విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 26 డిసెంబర్ 2024 పేజీలు : 4 వేల : 2.00


## ఏడుపాయల వనదుర్గామాత ఆలయంలో

# సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు




హైదరాబాద్ నుండి బుధవారం హెలికాప్టర్‌లో మెదక్ బయలుదేరిన రేవంత్ రెడ్డి నేరుగా కొల్చారం మండలం ఘనపూర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుండి సీఎం రేవంత్ రోడ్డు మార్గాన మెదక్‌లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గమాత ఆలయానికి వెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దుర్గమాతకు సీఎం రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సీఎంకు వేదాశీర్వచనాలు అందించారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఇతర నేతలు ఉన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక మెదక్ చర్చికి వెళ్లనున్నారు. అక్కడ జరిగే క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొననున్నారు.

## సహారా బాధితులకు డబ్బులు పడేది ఎప్పుడో చెప్పిన కేంద్ర ప్రభుత్వం




సహారా ఇండియా ఈ పేరు చెప్పగానే ఎన్నో కన్నీళ్ల కథలు ఎంతో మంది కష్టాల గాథలు గుర్తుకు వస్తాయి. రెక్కాడితే గానీ డొక్కాడని బడుగు జీవులు కొందరు,మధ్య తరగతి ఆశాజీవులు కొందరు.. ఇలా అన్ని వర్గాల ప్రజలు తమ భవిష్యత్తుకు భరోసా ఇస్తుందని సహారాలో పెట్టుబడి పెట్టారు. కాయాకష్టం చేసి సంపాదించిన డబ్బులను తమ పిల్లల కోసమో.. లేదా భవిష్యత్తు కోసమో దాచుకున్న డబ్బులను కొల్లగొట్టి బోర్డు తిప్పేయడంతో ఎంతో మంది రోడ్డున పడ్డారు. లాభం లేకపోయినా సరే.. తమ కష్టార్జితం ఎప్పుడు చేతికి వస్తుందా అని వేయి కళ్లతో వేచిచూస్తున్న సహారా బాధితులకు ఇప్పుడొక శుభవార్త. సహారా బాధితులకు డబ్బులు ఇస్తామని, దానికి సంబంధించిన వివరాలు వెల్లడించింది ప్రభుత్వం. సహారా బాధితులకు రీఫండ్ చేసేందుకు 2023, జులై 18న సహారా రీఫండ్ పోర్టల్ లాంచ్ చేసి ఏడాది దాటినా కూడా ఇప్పటికి డబ్బులు బాధితులకు అందలేదు. సహారా బాధితులకు డబ్బు తిరిగి ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రీఫండ్ పోర్టల్ ఏర్పాటు అయ్యింది. కానీ బాధితులు మాత్రం తమ పెట్టుబడి ఎప్పుడు తిరిగి ఇస్తారా అని ఎదురు చూస్తూనే ఉన్నారు. ఈ అశంపై లోక్ సభలో ఎంపీ సునీల్ కుమార్ సహారా బాధితులకు డబ్బులు ఎప్పుడు తిరిగి ఇస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కోట్లాది ప్రజల డబ్బులు సహారా ఫైనాన్స్ లో ఇరుక్కుపోయాయని, ప్రభుత్వం పోర్టల్ ఏర్పాటు చేసినప్పటికీ ఎందుకు ఇంకా బాధితుల అకౌంట్లో డిపాజిట్ కావట్లేదని ప్రశ్నించారు. అదే విధంగా ఇప్పటి వరకు ఎంత మంది అకౌంట్లో డబ్బులు పడ్డాయి, వారి వివరాలేమిటి అని అడిగారు. ప్రభుత్వానికి లేదా సెబీకి రీఫండ్ విషయంలో ఏమైనా కార్యాచరణ ఉంటే చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి వివరణ ఇచ్చారు. సుప్రీంకోర్టు 2012, ఆగస్టు 31న సహారా రియల్ ఎస్టేట్ కార్పోరేషన్, సహారా హౌజింగ్ ఇన్వెస్ట్ మెంట్ కార్పోరేషన్, అదే విధంగా సంస్థ ప్రమోటర్లు, డైరెక్టర్లను రూ. 25,781.37 కోట్లను సెబీలో డిపాజిట్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. 31 మార్చి 2024 నాటికి సెబీకి రూ. 15,775.50 కోట్లు డిపాజిట్ అయ్యాయని తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రీఫండ్ కోసం బాండ్ హోల్డర్స్ ను అప్లై చేసుకోవాలని సెబీ ప్రకటించింది. అప్లై చేసుకున్న వారిలో 17,536 మంది దరఖాస్తులు పరిశీలించి రూ. 138.07 కోట్ల రీఫండ్ చేసినట్లు మంత్రి తెలిపారు. మిగతా రీఫండ్ విషయంలో సెబీ అన్ని రకాల విచారణలు చేస్తోందని, బాధితులకు రీఫండ్ అందుతుందని అన్నారు. మిగతా రీఫండ్ ను 9 నెలలో బాధితులకు చెల్లించాలని సుప్రీం కోర్టు సెబీని ఆదేశించింది. వర్సోవా, ముంబయిలో ఉన్న భూములను అభివృద్ధి చేసేందుకు అగ్రిమెంట్ చేసుకున్న కంపెనీలకు రూ.వెయ్యి కోట్లు డిపాజిట్ చేసి అగ్రిమెంట్ చేసుకోవాలని అనుమతించినట్లు తెలిపారు.

## పట్టణాలు గ్రామాలు అనే తేడా లేకుండా

# మైక్రోఫైనాన్స్ దందా




కరీంనగర్ ఉమ్మడి జిల్లా ల్లోని మండలాల్లో, గ్రామాలలో పేదలను టార్గెట్ చేస్తూ మైక్రోఫైనాన్స్ వ్యాపారం దందా జోరుగా కొనసాగుతుంది. సామాన్యుడి నడ్డి విరుస్తున్న మైక్రో ఫైనాన్స్ దందాకు అడ్డుకట్ట వేయకుండా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వడ్డీ వ్యాపారుల ఉచ్చులో చిక్కుకొని ఎన్నో నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. కొన్ని సందర్భాల్లో వాయిదాలు చెల్లించలేని వారిపై దాడులకు సైతం వెనకాడడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎలాంటి అనుమతులు లేకుండానే కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నా జిల్లా అధికార యంత్రాంగం చోద్యం చూస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లా కేంద్రంతో పాటు పలు మండల కేంద్రాలలో చిన్న రూము లను అద్దెకు తీసుకొని జిల్లా వ్యాప్తంగా తమ దందాను విస్తరింప చేసుకుంటున్నారు. అమాయక నిరుపేదల అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న ఫైనాన్స్ సిబ్బంది వాయిదాల పద్ధతిలో అప్పులు చెల్లించలంటూ అధిక వడ్డీలను వసూలు చేస్తున్నారు. ఎక్కువగా దినసరి కూలీలు, నిరక్షరాస్యులే కావడంతో సిబ్బంది చెప్పిందే లెక్కగా మారుతుంది. రుణాలు ఇచ్చే సమయంలో ఇన్సూరెన్స్ డాక్యుమెంట్, చార్జీల పేరిట అదనపు వస్తువులకు ఎగబడుతున్నారు. పట్టణాలు గ్రామాలు అనే తేడా లేకుండా వడ్డీ వ్యాపారం కొనసాగిస్తున్నారు. నూటికి రూ.ఐదు నుంచి రూ. 10 శాతం వరకు వడ్డీతో అప్పులు ఇస్తూ బలవంతపు వసూళ్లకు ఎగబడుతున్నారు. అత్యవసర సమయంలో నైతే 20శాతం వరకు వడ్డీలు ఇస్తున్నట్లు సమాచారం. గ్రామాల్లో కొంతమంది మహిళలను గ్రూపులుగా ఏర్పాటు చేసి రుణాలను మంజూరు చేస్తున్నారు. చేసిన కష్టమంతా ఫైనాన్స్, వాయిదాలు వడ్డీలకే సరిపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని పలువురు మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ మైక్రో ఫైనాన్స్ పై దృష్టి సారించి మైక్రో ఫైనాన్స్ బారిన పడిన ప్రజలకు భరోసా ఇచ్చి న్యాయం చేయాలని, మైక్రో ఫైనాన్స్ ని కట్టడి చేయాలని జిల్లా ప్రజానీకం కోరుకుంటుంది.

## బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో ఒక్కసారిగా మారిన వాతావరణం





తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం చల్లబడింది. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పలు చోట్ల వర్షం కురిసింది. హైదరాబాద్?లోని ఎల్బీ నగర్, హయత్ నగర్, అబ్దుల్లాపూర్ మెట్, నాగోల్, కీసర, చీర్యాల, నాగారం, అహ్మద్ గూడ, యాదగిరి పల్లీ, ఘాట్ కేసర్, అన్నోజిగూడ, ఆవిషాపూర్, అంకుశాపూర్?లో ముసురు వాన పడింది. మరికొన్ని చోట్ల వాతావరణం చల్లబడి చిరు జల్లులు కురుస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాపైన అల్ప పీడన ప్రభావం పడింది. దీంతో జిల్లా వ్యాప్తంగా వెదర్ కూల్ అయ్యింది. పలు చోట్ల ముసురు వాన కురిసింది. ఈదురు గాలులతో కూడిన వర్షం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజక వర్గంలోని పలు మండలాల్లో కురిసిన అకాల వర్షం రైతన్నకు కన్నీళ్లు మిగిల్చింది. గత రాత్రి కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసి ముద్దైంది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి పది రోజులవుతున్న ధాన్యాన్ని తరలించేందుకు వాహనాలు లేకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లోనే నిల్వ ఉన్న వడ్లు వర్షానికి తడిసిపోయాయి. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మరి కొన్ని జిల్లాల్లోనూ అల్పపీడన ప్రభావం చూపడంతో వాతావరణం చల్లబడటంతో పాటు ముసురు జల్లు కురుస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో రెండు రోజుల పాటు మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించిన విషయం తెలిసిందే. వెదర్ డిపార్ట్మెంట్ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## నిజామాబాద్‌లో ఘరానా మోసం

### 18 పౌండ్ల కోసం రూ.2.75 లక్షల ఫ్రాడ్



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ నేరాల బెడద పెరుగుతోంది. సోషల్ మీడియా, పార్ట్ టైమ్ జాబ్స్, ఫిషింగ్, ఫేక్ కస్టమర్ కేర్, లోన్ యాప్ వేధింపులు, ఉద్యోగం, వీసా, రుణాలు, గిఫ్ట్, లాటరీ మోసం, డేటా చోరీ, ఓఎల్ఎక్స్, క్వికర్, ఇతర మార్కెటింగ్ కంపెనీలు, క్రిప్టో పేరుతో సైబర్ నేరాలు జరుగుతున్నాయి. పెట్టుబడి, మ్యాట్రిమోని, ఇతర రకాల సైబర్ నేరాలతో బాధితుల ఫిర్యాదుతో పోలీసులకు తలనొప్పిగా మారింది. ఒక రకం సైబర్ మోసం వెలుగు చూసేలోపు మరొక రకం సైబర్ నేరాలకు తెరలేపుతున్నారు సైబర్ కేటుగాళ్లు. దీంతో దీనిపై దృష్టి సారించిన పోలీసులు ప్రజలను ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తున్నా ఫలితం లేకుండా పోతుంది. అమాయకులను టార్గెట్ చేస్తూ సైబర్ కేటుగాళ్లు దోచుకుంటూ కొత్తతరం నేరాలకు పాల్పడుతూనే ఉన్నారు. ఇలాంటి ఘటనే నిజామాబాద్ లో చోటుచేసుకుంది. నిజామాబాద్ జిల్లా ఎల్లంపేటకు చెందిన సంతోష్ కు ఓ వ్యక్తి ఫోన్ కాల్ చేశాడు. ఇంగ్లాండ్ కరెన్సీ పేరిట సంతోష్‌కు మాటలు కలిపాడు, నమ్మించాడు. ఆన్ లైన్ లో ఇంగ్లాండ్ కరెన్సీ పంపుతమంటూ సంతోష్ కు తెలిపాడు. ఇంగ్లాండ్ కరెన్సీ అంటే ఇక్కడ భారీగా గిరాకీ ఉంటుందని నమ్మించడంతో డబ్బులకు ఆశపడ్డ సంతోష్ ఆలోచన లేకుండా సైబర్ కేటుగాళ్లకు విడదల వారీగా రూ. 2.75లక్షలు పంపాడు. ఆతరువాత సంతోష్‌కు ఇంగ్లాండ్ కరెన్సీని ఆన్ లైన్ లో పంపామని చెప్పడంతో సంతోసంతో ఆన్ లైన్ లో చూడగా బిత్తర పోయాడు. ఆన్ లైన్ ద్వారా అతనికి 18 పౌండ్లు మాత్రమే ఉండటంతో వాళ్లకు కాల్ చేశాడు. స్పందన లేకపోవడంతో.. మోసపోయానని భావించిన సంతోష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**–వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ చేతుల మీదుగా నిరాశ్రయులకు అందజేత...**

**–యువ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్..**

**వేములవాడ, డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ పట్టణంలో చలి తీవ్రతకు తట్టుకోలేక దేవాలయం సమీపంలో వున్న యాచకులకు, నిరాశ్రయులకు యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం కు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్ ఎస్ ఐ మారుతీ హాజరై దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ యువ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ పోలీస్, ఆర్మీ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు మరియు ఉద్యోగం లో చేరిన యువతీ యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని సమాజ సేవ చేయటం అభినందనీయం అని భవిష్యత్ లో మరింత సమర్థవంతంగా డ్యూటీ చేస్తూ సమాజాన్ని రక్షిస్తారు అని యువకులను అభినందించారు. అనంతరం యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ రాత్రి వేళలో పట్టణం లో తిరుగుతూ ఎవరికైతే దుప్పటి లేదో వారిని గుర్తించి దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది అని, రానున్న రోజుల్లో చలి తీవ్రత ఎక్కువ అవుతుంది కాబట్టి మీ మీ ఏరియాలలో ఎవరైనా అభాగ్యులు ఉంటే వారికి కప్పుకోడానికి దుప్పట్లు లేనట్టు అయితే దుప్పట్లు దానం చేసి మానవత్వం చాటుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో యువ ఫౌండేషన్ ఉద్యోగులు ప్రశాంత్,గంగరాజు, అరుణ్ సింగ్, అరవింద్ అభ్యర్థులు రామ్ కుమార్,సాయి, రాకేష్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్ చిన్నారులు సిరి చందన, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుపురం గ్రామంలో నూతనంగా కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



**వేములవాడ డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి జయారపు శ్రీధర్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అనుపురం గ్రామంలో వ్యవసాయ భూములకు రైతులకు విద్యుత్ సమస్య( ఓవర్ లోడ్) సమస్య ఉండడం వలన నూతనంగా కొత్త ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి రైతులకు కరెంటు సమస్య లేకుండా ఏర్పాటు చేసినారు . ఇట్టి కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ చరణ్ రావు సెస్ ఏఈ శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం విద్యాసాగర్ మాజీ జెడ్పిటిసి మ్యాకల రవి మాజీ సర్పంచ్ వెంకట రామారావు ఎర్రం రాజు, ఎర్రం సత్తయ్య మరియు సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక....



**వేములవాడ డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలోని గీత విద్యాలయం 2004–05 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు బుధవారం మంజునాథ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కాసేపు ముచ్చటించి... అనంతరం అందరూ కలిసి ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వేములవాడ కౌన్సిలర్ లునిమ్మచెట్టి విజయ్, గోలీ మహేష్, చల్మెడ పీఏ. మహేష్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజేందర్, దేవేందర్, శశికాంత్, రజిత, అమ్మాయి, రమేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశము సర్వ మతాల సమ్మేళనం



**డిసెంబర్ 25 మన వార్త ప్రతినిధి**

డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ కడ్తాల్ మండల కేంద్రంలో ప్రజల కోసం ఎన్నో కష్టనష్టాలను అనుభవించి ప్రజల కోసమే జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు, కరుణామయుడు యేసుక్రీస్తు అని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జరుపుల దశరత్ నాయక్ అన్నారు. మండలంలోని రావిచేడు గ్రామంలో ఉన్న చర్చ్ లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం క్రిస్మస్ క్యాలెండర్ ను గంప వెంకటేష్ గుప్తా, దశరథ్ నాయకులు ఆవిష్కరించి అనంతరం వారిని సన్మానించారు. ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలుతెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రావిచేడు మాజీ సర్పంచ్ వితలయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పాండు, బిజెపి నాయకులు బాలెందర్ నాయక్, చర్చి పాస్టర్ రాజేష్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్ పేయికి నివాళులర్పించిన బీజేపీ నాయకులు

**ఇల్లంతకుంట డిసెంబర్: 25 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రం లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు వాజ్ పేయి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ వాజ్ పేయి హయాంలో ఎన్నో సంస్కరణలు,అభివృద్ధి పనులు,సంక్షేమ కార్యక్రమాలతో భారత్ అనేక రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. కార్గిల్ విజయం,పోఖ్రాన్ అణు పరీక్షలతో ప్రపంచానికి భారత శక్తి సామర్థ్యాలు చాటిన వ్యక్తి అటల్ బిహారీ వాజ్ పేయి అని కొనియాడారు. సుపరిపాలనతో నవభారత నిర్మాణానికి పునాది వేసిన వాజ్ పేయి జయంతిని గుడ్ గవర్నెన్స్ డే గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అనేక రకాల కార్యక్రమాలు,సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పేద ప్రజల కోసం సంక్షేమ కార్యక్రమాలు,ఆసుపత్రిలలో పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ బత్తిని స్వామి,మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి తిప్పారాపు శ్రవణ్,దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్,సీనియర్ నాయకులు మేకల మల్లేశం,బత్తిని సాయిగౌడ్,కర్ల లక్ష్మణ్,లంకోజ్ చంద్రం,నాగ సముద్రాల సంతోష్ కుమార్,చిమ్మనిగొట్టు శ్రీనివాస్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శాత్రాజుపల్లి లోని చుర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ పట్టణ పరిధిలోని శాత్రజ్ పల్లి లో సత్య దైవార్చనలయంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని అన్నారు. భారత దేశం సర్వ మతాల సమ్మేళనమని అన్నారు. ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

### మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ శతజయంతిని ఘనంగా నిర్వహించిన

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 25(మనవార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్)**

మాజీ ప్రధాన మంత్రి వర్యులు భారతరత్న శ్రీ స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతినిలి పురస్కరించుకొని డిసెంబర్ 25 న యావత్ దేశం సుపరిపాలన దినోత్సవం జరుపుకుంటుంది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచాలకు వెలుగు చూపిన వ్యక్తి దేశంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన మహా మేధావి,కార్య దక్షుడు,అనేక రంగాలలో దేశాన్ని ముందుకు తీసుకువెళ్లిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు కొదవ సింహం పాండురంగాచార్యులు, జిల్లా ధార్మిక సెల్ అధ్యక్షుడు గుమలాపురం సత్యనారాయణ, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సాయి కిరణ్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు మరియు కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

### సిపిఐ జిల్లా నేత ఏపూరికి కన్నీటి వీడ్కోలు.ఘన నివాళులర్పించినకూనంనేనిఅంతిమయాత్రలో పాల్గొన్న జిల్లా, రాష్ట్ర నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 25 ( మనవార్త ప్రతినిధి)**

సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయసంఘం రాష్ట్ర నాయకులు ఏపూరి బ్రహ్మం (68) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ భుధవారం అయన స్వగృహం ఇల్లందులో మృతిచెందారు. మృతివార్త తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏ ఐ టి యు సి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ తదితరులు ఇల్లందుకు చేరుకున్నారు. పార్టీ కార్యకర్తల సందర్శనార్థం నియోజకవర్గ కార్యాలయం 'విఠల్ రావు భవన్'లో ఉంచారు. మృతదేహంపై పార్టీ జెండాను, పూలమాలను ఉంచి ఘన నివాళులర్పించిన అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో బలమైన నాయకున్ని కోల్పోయామని, అయన మృతి, ప్రజా, రైతు ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. బ్రహ్మం ఆశయాల సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపర్చారు అంతమ యాత్రలో పాల్గొన్న వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సారయ్య, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మిర్యాల రంగయ్య, బ్రాంచ్ సెక్రెటరీ నజీర్ అహ్మద్,పట్టణ మండల కార్యదర్శిలు బంధం నాగయ్య ఉడత ఐలయ్య, కౌన్సిలర్ రవీందర్,కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ ధమ్మల పాటి వెంకటేశ్వర్లు. వివిధ రాజకీయ పార్టీల నేతలు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యకర్తలు పలువురు సంఘీభావంగా పాల్గొన్నారు.

### రామవరం సిఎస్ఐ చర్చి నందు క్రిస్టమస్ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడెం శాసనసభ్యులు కూన నేనే సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 25 (మనవార్త ప్రతినిధి)**

రామవరం సి ఎస్ ఐ చర్చి నందు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యేసు క్రీస్తు పుట్టిన దినమున జరుపుకోనూ ఈ వేడుకలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని ప్రపంచ శాంతికి ప్రతీక జీసేస్,అలాంటి జీసేసే ను ప్రార్థించే మి అందరి జీవితాలు సంతోషంగా ఉండాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అలాగే మి ఆశీస్సులు అభిమానం ఎల్లపుడూ నకు ఉండాలని కోరారు, ఈ వేడుకల్లో వారితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సిపిఐ నాయకులు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు యాకూబ్ ఆఫీస్ సెక్రటరీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యాపీ బర్త్ డే రాజేందర్ అన్న..



**–ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు అందుకున్న వెలిచాల రాజేందర్ రావు ..**

**–ప్రజాసేవలో నిమగ్నమయ్యేందుకులిభగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష**

**కరీంనగర్ డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు తన జన్మదినం సందర్భంగా బుధవారం ఉదయం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి ప్రత్యేకంగా కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజేందర్ రావుకు హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజేందర్ రావు ముఖ్యమంత్రి కి పూల కుండిని అందజేశారు. రాజేందర్ రావు నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ కరీంనగర్ అభివృద్ధికి పాటుపడడంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదిం చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాజేందర్ రావుతో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, ప్రజలకు మరింత అత్యుత్తమైన సేవలు అందించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించి రాజేందర్ రావు ముఖ్యమంత్రితో మాట్లాడారు. కరీంనగర్ పర్యటనకు రావాలని మరోసారి ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలో కరీంనగర్ కు వస్తానని పేర్కొన్నారని రాజేందర్ రావు తెలిపారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు.

## మైనార్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా టీఎస్ మిస్స జిల్లా అధ్యక్షులు లాల్ మహమ్మద్



**ములుగు డిసెంబర్ 25 మనవార్త** ములుగు జిల్లా కేంద్రంలోని టీఎస్ మిస్స కార్యాలయంలో తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ములుగు జిల్లా నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా టీఎస్ మిస్స రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగింది. ఇట్టి కార్యక్రమానికి 9 మండలాలకు చెందిన ముస్లిం మైనార్టీ ఉద్యోగ ,ఉపాధ్యాయులు వివిధ శాఖలలో పనిచేస్తున్నటువంటి మైనారిటీ సోదర,సోదరీమణులు వచ్చి వారి యొక్క సమస్యలు వివరించి ,భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది. అనంతరం నూతన కమిటీ ఎన్నిక 35 మందితో ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా సయ్యద్ ఖాలీద్ హుస్సేన్ గౌరవ అధ్యక్షులు, సయ్యద్ ష ఫైసల్ హుస్సేన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎండి రఫీక్ అడ్వైజర్,ఎండి లాల్ మహమ్మద్ జిల్లా అధ్యక్షులు, ఎండి మక్బూల్ పాషా జనరల్ సెక్రెటరీ, సయ్యద్ అసద్ మొయినుద్దీన్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ, ఎండి తాజుద్దీన్ ట్రెజరర్, ఎండి నయీముద్దీన్ అసోసియేట్ ప్రెసిడెంట్, ఎండి నదీమ్ ఖాన్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ హర్షద్ వైస్ ప్రెసిడెంట్, ఎండి యూసుఫ్ పాషా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఆసరా సుల్తానా వైస్ ప్రెసిడెంట్ , జీనత్ సుల్తానా సెక్రెటరీ, ఎండి అబ్దుల్ రహీం ఆర్గనైజేషన్ సెక్రెటరీ, లతోపాటు మిగతా వారిని ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షులు లాల్ మహమ్మద్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు, ఈ సమావేశంలో తొమ్మిది మండలాల చెందిన ముస్లిం మైనార్టీ ఉద్యోగ, ఉపాధ్యాయులు వివిధ శాఖలలో పనిచేస్తున్నటువంటి అధికారులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు...



**గంభీరావుపేట ,డిసెంబర్ 25 మన వార్త ప్రతినిధి**
మండల కేంద్రం మరియు వివిధ గ్రామాలలోని క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకున్నారు ఉదయము ఎనిమిది గంటల నుండి వివిధ ప్రార్ధన ఆలయాల్లో క్రీస్తు జన్మదినానికి సంబంధించిన వాక్యోపదేశాలతో చర్చిలు మారుమోగాయి మండల కేంద్రంలో పాస్టర్లు తిమోతి పాస్టర్ ఐశయ్య మరియు జోసెఫ్ నర్మలలో క్యాంపులో రత్నాకర్ పాస్టర్ పౌలు దోసల కరుణాకర్ నాందేడ్ అనిల్ కుమార్ దోసల వెంకటేష్ క్రైస్తవ సోదరులు ఆసక్తితో పాల్గొన్నారు

## నూతన ఎస్ఐకి శుభాకాంక్షల వెల్లువ...



**శాయంపేట మనవార్త (డిసెంబర్ 24)**
శాయంపేట ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై పరమేష్ కు నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, బో కే అందించారు. శాలువాతో సన్మానించారు. విధి నిర్వహణ పట్ల బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఉన్నంతకాలం ప్రజలకు సేవ చేస్తూ పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, బిఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ మారపెల్లి మోహన్, మాజీ ఉప సర్పంచ్ దైన పెల్లి సుమన్, మండల నాయకులు గడిపే విజయ్, దైన పెల్లి కరుణ్ బాబు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రిమాండ్ కు తరలింపు



**గంభీరావుపేట డిసెంబర్ 25 మన వార్త ప్రతినిధి**
దోమకొండ రాజవ్వా రాజయ్య, కొత్తపల్లి గ్రామంలో భూమి కి సంభందించిన కేసులో 2022 లో కేసు పెట్టగా ఇట్టి కేసులో ఉన్న %ఖ%7 ముద్దాయి మల్లారెడ్డిపేటకు చెందిన కర్రే చందు అనే వ్యక్తి కేసు పెండింగ్లో ఉండగా దుబాయ్ వెళ్ళినాడు. అట్టి వ్యక్తిపై లుకౌట్ నోటీసు జారీ చేసి దుబాయ్ నుంచి తిరిగి వచ్చే క్రమంలో అతన్ని హైదరాబాద్ ఎయిర్పోర్ట్ లో పట్టుకుని పాస్ పోర్ట్ ను కోర్టులో జమచేసి రిమాండ్ కు తరలించనైనది. ఎవరైనా%ఎఱ% కేసులలో ఉండి కోర్టుకు హాజరు కాకుండా విదేశాలకు వెళ్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడును అని ఎస్ఐ ప్రకటనలో తెలిపారు

## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు..



**శాయంపేట మనవార్త (డిసెంబర్ 25)** శాయంపేట మండలం కేంద్రంలోని సిఎస్ఐ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించగా ముఖ్యఅతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రభువు జన్మం గురించి మాట్లాడి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చ్ పాస్టర్ అనిల్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి,మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి,చల్ల చక్రపాణి,రవి,దుబాసి కృష్ణమూర్తి.రవిపాల్,యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ మారపల్లి రఘువర్మ, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

## పందుల స్వైరవిహారం...



**–నారుమళ్ళు, ప్రాణాలకు నష్టం..**
**శంకరపట్నం:డిసెంబర్25(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నంలోని పందుల పెంపకం దారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో గ్రామంలో పందులు విచ్చలవిడిగా సంచరిస్తూ వరి నార్లు, ఇళ్ళ చుట్టూ తిరుగుతూ పారిశుధ్య నిర్వహణ అపరిశుభ్రంగా చేస్తుండడంతో విష జ్వరాలు వ్యాపిస్తున్నాయని పలువురు ఆరోపించారు.కేశవపట్నంలోని ఇమ్మాన్యుయేలు చర్చి సమీపంలోని పందుల పెంపకం దారులు తమ పందులను నిర్లక్ష్యంగా వదిలేయడంతో అటు నారుమడులను తొక్కి ధ్వంసం చేస్తూ రైతులకు వేల రూపాయల పెట్టుబడికి అపార నష్టం కలిగించడమే కాకుండా ఇండ్ల చుట్టూ తిరుగుతూ బురద గుంటలను తోడుతూ దుర్గంధం వ్యాపించడానికి కారణమవుతున్నాయి.దీంతో సమీప నివాసులకు విష జ్వరాలు వ్యాపించి ప్రాణహాని కలుగుతుందని పలువురు తెలిపారు. గ్రామపంచాయతీ అధికారులు సదరు పందుల పెంపకం దారులపై తగిన చర్యలు తీసుకొని జరుగుతున్న నష్టాన్ని నివారించాలని కోరుతున్నారు. లేని పక్షంలో తామే స్వయం చర్యలకు పాల్పడతామని హెచ్చరించారు.

## శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు



**శాయంపేట మనవార్త (డిసెంబర్ 24)** శాయంపేట ఎస్ఐ పరమేశ్వర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లను మండలంలో శాంతి భద్రతలకు ఆటంకం కలిగించవద్దని, గొడవలకు అల్లర్లకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా వారికి సూచించారు.ఒకవేళ ఎవరైనా రౌడీషీటర్లు అసాంఘికగా కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని వారిని హెచ్చరించడం జరిగింది.

## క్రిస్మస్ శుభాకాంక్షలు సి ఎస్ ఐ చర్చి కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 25. డిసెంబర్( మన వార్త ప్రతినిధి )**
రాష్ట్రంలోని క్రైస్తవులందరికీ దాసరి ఎమ్మార్పీఎస్.క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు ఇప్పటికీ, ఎప్పటికీ ప్రపంచంలోని మానవాళికి మార్గదర్శమని అన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని, ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తుందన్నారు. ఏసు ప్రభువు బోధనలు అనుసరించి అన్ని మతాల గౌరవిస్తామని ప్రజలు.. దాసరి శ్రీనివాస్. దాసరి సాంబయ్య రిపోర్టర్. దాసరి సారథి. తెన్నేటి పవన్.ఇనుప నూరి నవీన్. చక్రి దాసరి. ఈశ్వర్. మరికొన్ని పేర్లు గుర్తులేవు.

## వేములవాడలో అటల్ బిహారి వాజ్ పేయి జయంతి వేడుకలు...



**వేములవాడ డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**భారత మాజీ ప్రధాని భారతరత్న భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు ముఖ్యులు అయినటువంటి అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సందర్భంగా బుధవారం రోజున వేములవాడ బిజెపి కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విలువలతో కూడిన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం అను పరీక్షల ద్వారా భారత అను శక్తిని ప్రపంచానికి చాటిన ధీశాలి ప్రతిపక్షలతో సైతం శభాష్ అనిపించుకున్న మహానేత అనేకమైన విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిన మహా నాయకుడు పార్లమెంటు సాక్షిగా వారి అనేక ప్రసంగాల ద్వారా జీవించడం అయిన దేశం కోసమే మరణించడం అయిన దేశం కోసమే అని చాటుకున్న భరతమాత ముద్దుబిడ్డ శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి సేవలను మననం చేసుకుంటూ ఈరోజు నరేంద్ర మోడీ పాలనలో భారత్ వికసిత్ భారత్ లక్ష్యంగా కొనసాగుతుందంటే కారణం ఆరోజు వారు చూపిన మార్గమే వారు చూపిన మార్గంలోనే ఈరోజు నరేంద్ర మోడీ పాలన కొనసాగడం దాన్లో భాగంగానే ఈరోజు సుపరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలుపుతూ వారి సేవలను మననం చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు ,రూరల్ మాజీ ఎంపీపీ బండ మల్లేశం ,పిన్నింటి హనుమన్లు, అక్క పెల్లి వివేక్ రెడ్డి ,గుడిసె మనోజ్ ,రేగుల రాజకుమార్ ,నామాల శేఖర్ బిల్ల కృష్ణ, నేరెళ్ల సాయికుమార్,మమిండ్ల లక్ష్మీరాజం ,రేగుల శ్రీకాంత్ జవాజి రాజశేఖర్, సగ్గు రాహుల్ ,అన్నం నరసయ్య నగేష్ ,రమేష్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సన్మార్గంలో నడిచేందుకు యేసు.బోధనలుదోహదపడతాయి.ఆర్.సి.యంఎల్ జి ఎం క్రిస్మస్ వేడుకల్లో

## పాల్గొన్న కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 25 ( మన వార్తా ప్రతినిధి)**
పాల్వంచ: సన్మార్గంలో నడిచేందుకు యేసు బోధనలు దోహదపడతాయినీ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచలోనీ ఆర్.సి.యం చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవ బోధకులకు, సోదరీ, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవన గమనం నేటికీ అందరికి అచ్చునిరయాణమని అన్నారు. దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని ఆయన పేర్కొన్నారు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారన్నారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారని కూనంనేని అన్నారు. పండగలు, వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, చర్చ ఫాదర్లు పెవెన్సీఎల్, విజయ్ రావు క్రీస్తు బాబు అమృత రావు, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, డీ సుధాకర్, నేరెళ్ల రమేష్, శనగారపు శ్రీనివాసరావు, అశోక్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం కార్యాలయం వేములవాడ రాజన్న సన్నిధిలో ప్రారంభ ఆహ్వానం




**–ఉమ్మడి జిల్లా బీసీ సాధికార సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ ప్రకటన...**
**వేములవాడ డిసెంబర్ 25 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రం గల వేములవాడ మొదటి బైపాస్ రోడ్డులోని మున్నూరు కాపు సత్రం ప్రక్కన గల భవనంలో ,ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయం ఈ నెల 27 న ఉదయం 10.00 గంటలకు ప్రారంభం జరుగును.ఉత్తర తెలంగాణ జిల్లాలలో బీసీ సాధికారిత సంఘం పక్షాన ,బీసీ ల సంక్షేమం కోసం,బీసీల సమస్యల పరిష్కారం కోసం ,బీసీ ల ఐక్యత కోసం ,తదితర అంశాలపై బీసీల కొరకు పలు కార్యక్రమాలు నిర్వహించుటకు గాను,సౌలభ్యం కొరకు ఇట్టి కార్యాలయాన్ని ప్రారంభిఇస్తున్నామన్నారు.ఈ కార్యాలయ ప్రారంభ కార్యక్రమానికి కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు గారితో పాటుగా,రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర కార్యవర్గంతో పాటుగా, బీసీ సాధికారిత సంఘాల నాయకులు హాజరవుతారని తెలిపారు.కనుక ఉమ్మడి కరీంనగర్ జిల్లాల బీసీ సాధికారిత సంఘం నేతలు మరియు ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం నేతలు కార్యాలయ ప్రారంభానికి హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయగలరని గౌరవ బీసీ నేతలను కోరుచున్నాను అన్నారు.కార్యాలయ ప్రారంభ కార్యక్రమం అనంతరం ఇటీవల బీసీ సాధికారిత సంఘాలకు నూతనంగా నియామకం కాబడిన కార్యవర్గానికి మరియు పలువురు ముఖ్య నేతలకు, ,రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నేతలు సన్మానించేదరు.

## జెపి నాయకుల ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయి జయంతి



**డిసెంబర్ 25 మనవార్త ప్రతినిధి**
ఆమనగల్ పట్టణ కేంద్రంలో ఈరోజు భారతరత్న, మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతిని సుపరిపాలన దినోత్సవంగా జరుపుకుంటూ ఆమనగల్లు మున్సిపాలిటీ చౌరస్తా అటల్ బిహారీ వాజ్‌పేయి" చౌరస్తా నామకరణం చేయడం జరిగింది, బిజెపి శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం, అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి శ్రీ చంద్ర శేఖర్ జీ, మాజీ జాతీయ బీసి కమిషన్ సభ్యుడు శ్రీ తల్లోజు ఆచారి,తెలంగాణ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పాల్గొన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండే హరిప్రసాద్,మున్సిపల్ చైర్మన్ రాంపాల్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపాలిటీ కౌన్సిలర్స్, సుండూర్ శేఖర్, చెక్కల లక్ష్మణ్, గోరటి నర్సింహ, బైకని శ్రీశైలం, విజయ్ కృష్ణ, చెన్నకేశవులు, బిజెపి నాయకులు పల్లె యాదయ్య మోక్తాల వెంకటయ్య, రవిరథోడ్, పద్మ ప్రశాంత్, విష్ణు చారి, శ్రీను, పాతకోట శివ, చంద్రయ్య, గిరి, అశోక్, ఎర్రవోలు మహేష్, వరికుప్పల శ్రీను, గుజ్జరి శ్రీను బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం



**డిసెంబర్ 25 మనవార్త ప్రతినిధి**కల్వకుర్తి పట్టణంలో క్రిస్మస్ పండుగ వేడుకల్లో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ హెడ్మాసత్యం పాల్గొన్నారు.కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల కోసం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా కేక కట్ చేసి క్రిస్టియన్ సోదరి సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ సాటి మనిషి పట్ల ప్రేమనుదయను కలిగి ఉండి నిస్వార్థంగా సేవ చేయడం , ఆ ఏసుక్రీస్తు నుండి మనం నేర్చుకోవాల్సిన సుగుణాలు , మనకు కీడు తలపెట్టిన వారినైన సరే క్షమించగల గొప్పగుణం ఏసు నుండి నేర్చు కోవాలని. కరుణామయుడైన యేసు దీవెనలు మీ ఇంటిల్లపాదకి లభించారని కోరుకుంటు క్రైస్తవ సోదర , సోదరిమాణులకు ప్రేమ.శాంతి ద్వార ఎదైన సాధించవచ్చని యేసు ప్రభువు నిరూపించాడనీ. యేసుక్రీసు బోధనలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాహిర్ అలీ.క్రైస్తవ సోదరీ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## లోక రక్షకుడు యేసు ప్రభువు

**వాజేడు డిసెంబర్ 25 మనవార్త** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో గల వాయిస్ ఆఫ్ జాయిన్ చర్చ్ పాస్టర్ గట్టుపల్లి తిమోతి ఆద్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకను నిర్వహించారు.ఈ సందర్భంగా క్రిస్మస్ పాటలు పాడుతూ,ఆడుతూ ఎంతో సంతోషంగా పండుగను నిర్వహించారు.క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రీస్తు జన్మదినంను జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాస్టర్ తిమోతి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రపంచమంతటా జరుపుకునే పండుగని ఆయన అన్నారు. ప్రజాలందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో,రైతులు వారి పాడి పంటలు సస్యశ్యామలంగా పండాలని ప్రార్ధనలు చేశారు.యేసు క్రీస్తు నశించి పోతున్న వారికొరకు ఈ లోకంలో జన్మించాడని,యేసు పరలోకానికి మార్గం అని బైబిలు లోని వాక్య సందేశం అందించారు.ఈ కార్యక్రమం పాస్టర్ జి తిమోతి,హెప్సిభ సంఘ పెద్దలు పెద్దలు మరియమ్మ,ఎస్తేర్,శైలజ,టేకు గూడెం.అబ్రహం,స్టీఫెన్ సంతోసమ్మ,నానిబాబు తదితరులు పిల్లలు పెద్దలు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



**శాయంపేట మనవార్త (డిసెంబర్ 25)** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని శాయంపేట ఎస్సై పరమేశ్వర్ తెలిపారు. బుధవారం రోజున శాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇందులో భాగంగా వారిని ఉద్దేశించి మండలంలో శాంతి భద్రతలకు ఆటంకం కలిగించవద్దని, గొడవలకు అల్లర్లకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ఒకవేళ ఎవరైనా రౌడీషీటర్లు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## 22,500 రూపాయల విలువగల గుట్కా ప్యాకెట్లు సీజ్



**శాయంపేట మనవార్త (డిసెంబర్ 24)**

శాయంపేట మండల పరిధిలో ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను పోలీసులు సీజ్ చేశారు . శాయంపేట ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో పెట్రోలింగ్ చేస్తుండగా వసంతపూర్ గ్రామానికి చెందిన కొసరి గోపాల్ తన కిరాణం షాపులో ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను అమ్ముచున్నాడనే పక్కా సమాచారం మేరకు అతని కిరణం షాపు వద్దకు వెళ్లేసరికి పోలీసువారిని చూసి పారిపోతుండగా అతడిని పట్టుకొని అతని కిరాణం షాపులో దాచి ఉంచిన వివిధ కంపెనీలకు చెందిన 22,500 రూపాయల విలువగల గుట్కా ప్యాకెట్లను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శాయంపేట ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ తో పాటు సిబ్బంది సాగర్, ఖలీద్ పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు..




**జమ్మికుంట, డిసెంబర్ 25( మన వార్త ప్రతినిధి ):**
క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట ప్రెస్ క్లబ్ కార్యాలయంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ శాంతి, కరుణ, ప్రేమ, చిహ్నంగా ఏసు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలు ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి. సంతోష్, ఏ భానుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి దొడే రాజేంద్రప్రసాద్, ఎండి ఖాజా ఖాన్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు, ఎస్. యోహాన్, ఏ. సంపత్, కందుకూరి రాజు, ఎండి రఫీ, రచ్చ రవి కృష్ణ, కే .వంశీకృష్ణ, పెద్ది సంతోష్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

## మరుతినగర్ లో క్రిస్మస్ వేడుకలు...



**జమ్మికుంట, డిసెంబర్ 25( మన వార్త ప్రతినిధి:**
రామచందర్ ఫాస్టర్ అధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతి నగర్ లోని ప్రార్థన మందిరం లో క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పి ఎ సీ ఎస్ చైర్మెన్ పొనగంటి సంపత్,స్థానిక కౌన్సిలర్ పొనగంటి శ్రీలత పాల్గోని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## కన్నుల పండువగా అయ్యప్ప రథయాత్ర...



**జమ్మికుంట, డిసెంబర్ 25( మన వార్త ప్రతినిధి):** అయ్యప్ప స్వామి రథయాత్ర ఆలయ కమిటీ అధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప దేవాలయం నుండి ప్రారంభమైన రథయాత్ర గాంధీ చౌరస్తా మీదుగా వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు అయ్యప్ప స్వాములు కేరళ వాయిద్యాలు,భక్తి పాటలు కోలాటాల నడుమ రథయాత్ర అత్యంత వైభవంగా కొనసాగింది. అనంతరం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి కి నవవిధ అభిషేకము చక్రస్నానం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తదనంతరం భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. అయ్యప్ప దీక్ష స్వాములు,భక్తులు తన్మయత్వంతో నృత్యాలు చేశారు. అయ్యప్ప నామ స్మరణతో పట్టణం మారుమోగింది. సంవత్సరం నిత్యం పూజలు అందుకునే అయ్యప్ప స్వామి దేవాలయం నుండి బయటకు వచ్చి భక్తులకు దర్శనం ఇచ్చారు. మంగళ హారతులతో స్వామి రతొచ్చవాన్ని భక్తులు స్వాగతం పలికి భక్తి శ్రద్ధలతో పూజించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ కమిటీ, అయ్యప్ప మాలదరులు,భక్తులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శం..



**జమ్మికుంట, డిసెంబర్ 25( మన వార్త ప్రతినిధి):**
చెడుపై మంచికి విజయంగా,దుర్మార్గం నుంచి సన్మార్గం వైపు,మానవత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన యేసు క్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శమని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. క్రిస్మస్ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్,జమ్మికుంట,కమలాపూర్ మండలాల్లోని చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధించిన బోధనలు ఇప్పటికి ప్రపంచం ఆచరిస్తుందని తద్వారా ప్రపంచానికి శాంతిని,కరుణ,ప్రేమను పరిచయం చేసి సన్మార్గం వైపు దారి చూపారాని అన్నారు. ఏసుక్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు సమన్యాయం పాటిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలు...



**జమ్మికుంట, డిసెంబర్ 25( మన వార్త ప్రతినిధి):**
ఫాస్టర్ బిట్ల ప్రభుదాస్ అధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలని సమీపంలో గల క్రీస్తు సంగ సహవాసం ప్రార్థన మందిరం లో క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య,పొనగంటి విజయ లక్ష్మి,నాయకుడు మల్లయ్య పాల్గోని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## అజాతశత్రువు అటల్ బిహారీ వాజ్ పాయి..




**-పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్..**
**జమ్మికుంట, డిసెంబర్ 25( మన వార్త ప్రతినిధి):**
అటల్ బిహారీ వాజ్పేయి అజాతశత్రువు అని జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు మల్లేష్ అన్నారు. అటల్ బిహారీ శతజయంతిని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు మల్లేష్, స్థానిక బిజెపి నాయకులతో కలిసి గాంధీ చౌరస్తాలో వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ అటల్ బిహారి వాజ్ పాయ్ కర్మ యోగి,యుగ పురుషుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, నిరాడంబరుడు,అటల్ జీ అని కొనియాడారు. అతని శత జయంతి సందర్భంగా భారతదేశం యొక్క పురోగతి, ఐక్యత మరియు ప్రపంచ స్థాయిలో భారతదేశానికి తెచ్చిన గౌరవాన్ని, ఆయన చేసిన అసమానమైన సేవలను కొనియాడారు. ఆయన నాయకత్వం, వివేకం, దేశాభివృద్ధి పట్ల తిరుగులేని నిబద్ధత మనకు అనునిత్యం స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని, ఈ ప్రత్యేక సందర్భంగా ఆయన అపురూపమైన వారసత్వం మరియు ఆయన మనందరిలో నింపిన విలువలు భావితరాలకు గుర్తుంటాయని, ఆయన ఆశయ సాధన కోసం బిజెపి కార్యకర్తలు ఆయన చూపిన విలువలతో కూడిన బాటలో ప్రయాణించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జీడిమల్లేష్, కంకణాల రామారెడ్డి, దొంతుల రాజకుమార్, కైలాస్కోటి గణేష్, ఇటికాల సరూప, మోతే స్వామి, తూడి రవిచంద్ర రెడ్డి,బచ్చు శివన్న, రాకేష్ ఠాగూర్,గండికోట సమ్మయ్య, బూరుగుపల్లి రాము, శనిగారపు రవి, రేవెల్లి శ్రీనివాస్, పొనగంటి రవి, ఊడుగుల మహేందర్,ఎ రామస్వామి, శ్రీవర్తి ప్రవీణ్, కొండపర్తి ప్రవీణ్, కన్నబోయిన బద్రి, అప్పల రవీందర్, పోలు అన్నమయ్య, పత్తి జనార్ధన్ రెడ్డి, వేముల జగన్, చిట్టిమల్ల ఉపేందర్,దాసరి వెంకట నర్సయ్య, రావుల మహిపాల్, వీణవంక శివ, తాటి కంటి మల్లేశం, కల్లూరి సదానందం, నిమ్మల శంకర్, మంథని అశోక్, అయిత సంతోష్,మిల్కూరి రాజు, ఆకుల పోశయ్య,గాజుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న అటల్ బిహారి వాజపేయి శత జయంతి



**శాయంపేట మన వార్త (డిసెంబర్ 24)** శాయంపేట మండల కేంద్రంలో ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా భారతరత్న అటల్ బిహారి వాజపేయి శత జయంతిని ఘనంగా నిర్వహించగా ముఖ్యదితిగా జన్నె మొగిలి పాల్గొని మాట్లాడుతూ మూడుసార్లు ఈ దేశానికి ప్రధానమంత్రిగా పని చేసినప్పటికీ చరమాంకంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతి గృహంలోనే తనువు చాలించిన వ్యక్తి వాజ్పేయి అని అన్నారు. విద్యార్థి దశలోనే స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని జైలు జీవితాన్ని చవిచూసిన వాజ్పేయి దేశమే జీవితం అనుకొని బ్రహ్మచారిగానే మిగిలిపోయారు. హిందీ, సంస్కృతం,అనేక భాషలో మాట్లాడే వాజపేయి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నారని జన్నె మొగిలి అన్నారు. ఈ కార్యక్రమంలో సహప్రముఖ్ రాయరాకుల మొగిలి, జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు కానుగుల నాగరాజు, జిల్లా ఓబీసీ మూర్చ ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, భూత అధ్యక్షులు కడారి చంద్రమౌళి బాసనీ నవీన్, బత్తుల రాజేష్ మేకల సుమన్ భూతం తిరుపతి కన్నబోయిన రమేష్ వనం దేవరాజు కోమటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు